క్లుప్తంగా

ప్రజావాణికి 14 ఫిర్యాదులు



అధికారులకు విన్నవిస్తున్న ప్రజలు

కూకట్‌పల్లి: జీహెచ్‌ఎంసీ జోనల్‌ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. టౌన్‌ ప్లానింగ్‌ 8, ఎలక్ట్రికల్‌ 2, ఇంజినీరింగ్‌ 2, శానిటేషన్‌ 1, రెవెన్యూ 1 మొత్తం 14 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

శ్మశాన వాటికలో మరమ్మతులు షురూ



మరమ్మతులను ప్రారంభించిన కార్పొరేటర్‌ సతీశ్‌గౌడ్‌ తదితరులు

బాలానగర్‌: ఫతేనగర్‌ డివిజన్‌ పరిధిలోని ముదిరాజ్‌ కులస్తుల శ్మశాన వాటిక మరమ్మతులను కార్పొరేటర్‌ పండాల సతీశ్‌ గౌడ్‌ స్థానిక ముదిరాజ్‌ సంఘం ప్రతినిధులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో రూ.15 లక్షల నిధులు మంజూరు కాగా పనులు చేపట్టామని తెలిపారు.

అక్రమ వాటర్‌ ప్లాంట్లను తొలగించాలి



అధికారులకు ఫిర్యాదు చేస్తున్న అధ్యక్షుడు చంద్రారెడ్డి, బస్తీవాసులు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్‌ పాపిరెడ్డినగర్‌ బస్తీలో అక్రమంగా కొనసాగుతున్న వాటర్‌ ప్లాంట్లను తొలగించాలని బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కోరారు. ఈమేరకు కూకట్‌పల్లి మండల తహసీల్‌, కూకట్‌పల్లి సర్కిల్‌ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందించారు. గతంలో నీటి ఎద్దడి తలెత్తడంతో బస్తీవాసులు వాటర్‌ ప్లాంట్లను తొలగించాలంటూ నిరసనలు సైతం చేపట్టారన్నారు. అయినా ప్లాంట్ల నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో సోమవారం వివిధ విభాగాల అధికారులకు బస్తీవాసులతో కలిసి వినతిపత్రాలు అందించినట్లు తెలిపారు.

హెచ్‌సీయూ విద్యార్థులకు అరుదైన అవకాశం



రాయదుర్గం: స్పార్క్‌ ప్రాజెక్టులో భాగంగా హెచ్‌సీయూ డాక్టోరల్‌ విద్యార్థులు క్వీన్స్‌ల్యాండ్‌ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. హెచ్‌సీయూలోని ప్రొఫెసర్‌ కాంచన్‌ కె మాలిక్‌, ట్రీసా రీనా జాన్‌ మార్గదర్శకత్వంలో పనిచేస్తున్న వంశీకృష్ణ, హెచ్‌సీయూ కమ్యూనికేషన్‌ విభాగానికి చెందిన ఇద్దరు పరిశోధక విద్యార్థులు ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లోని క్వీన్స్‌ల్యాండ్‌ విశ్వవిద్యాలయ సందర్శన సోమవారంతో ముగిసింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మూడు కమ్యూనిటీ రేడియో స్టేషన్‌లను సందర్శించారు. ఆదివాసీ, టోర్రెస్‌ స్ట్రెయిట్‌ ద్వీపవాసుల కమ్యూనిటీలకు స్వదేశీ కార్యక్రమాలు అర్థం చేసుకోవడానికి ఎలా ఉపయోగపడిందో తెలుసుకున్నారు.

'మనూ' జాబ్‌మేళాలో 20 మంది ఎంపిక

రాయదుర్గం: మౌలానా ఆజాద్‌ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన ఉద్యోగ మేళాలో 20 మంది అభ్యర్థులకు ఆఫర్‌ లెటర్లు ఇవ్వగా మరో 45 మంది పేర్లు నమోదు చేయడం జరిగిందని 'మనూ' శిక్షణ, ప్లేస్‌మెంట్‌ సెల్‌(టీపీసీ) డైరెక్టర్‌ డాక్టర్‌ మహ్మద్‌ యూసుఫ్‌ఖాన్‌ వెల్లడించారు. సోమ వారం గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయంలోని టీపీసీ కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ వందమందికిపైగా ఉపాధ్యాయ అభ్యర్థులు పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో 'మనూ' ఫ్యాకల్టీ, అధికారులు పాల్గొన్నారు.



శ్రీ వివేకానందనగర్‌లో కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు



మోతీనగర్‌ కమ్యూనిటీ హాల్‌ పక్కన ..



మోతీనగర్‌ ప్రధాన రోడ్డు సమీపంలో ..



అల్లాపూర్‌ బోరబండ రైల్వేస్టేషన్‌కి వెళ్లే దారిలో..



కంచె కరువాయే..!

ప్రమాదకరంగా విద్యుత్‌ ట్రాన్స్‌ఫార్మర్లు

- జిక్కుజిక్కుమంటున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

మూసాపేట, అల్లాపూర్‌ డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీలు, ఇళ్ల మధ్య, రోడ్ల పక్కనున్న ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. వాటి చుట్టూ కంచె లేకపోవడంతో స్థానికులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. మూసాపేట డివిజన్‌ బబ్బుగూడ అవంతినగర్‌తోట, కబీర్‌నగర్‌, పాండురంగానగర్‌, అల్లాపూర్‌ డివిజన్‌లోని వి.రామారావునగర్‌, గణేశ్‌ నగర్‌, శ్రీ వివేకానందనగర్‌, పర్వత్‌నగర్‌తో పాటు పలు బస్తీ కాలనీల్లో ఇళ్ల మధ్యనే కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. వాటి తీగలు, స్విచ్‌లు, ఫీజు బాక్సులు అధిక లోడు వంటి కారణాలతో నిప్పురవ్వలు బయటకు వచ్చి పక్కనే ఉన్న ప్లాస్టిక్‌ వస్తువుల, ట్యూబులు, టైర్లపై పడితే అగ్ని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

– మోతీనగర్‌



సున్నం చెరువు సమీపంలో ..



అల్లాపూర్‌ డివిజన్‌ గాయత్రీనగర్‌లో కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌



శ్రీ వివేకానందనగర్‌లో ఇళ్ల మధ్యే..



అవంతినగర్‌ తోట ఇళ్ల మధ్య..

చెత్త కుప్పల్లో మంటలు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్‌ పరిధిలోని జలవాయువిహార్‌ కాలనీకి ఆనుకుని ఉన్న భీముని కుంట చెరువులోని చెత్త కుప్పల్లో సోమవారం మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దీంతో కాలనీవాసులు ఫైర్‌, ఎలక్ట్రికల్‌, మండల, జీహెచ్‌ఎంసీ అధికారులకు సమాచారం అందించడంతో అన్ని డిపార్టుమెంట్ల సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. ఫైర్‌ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. పక్కనే ఉన్న స్తంభాల కేబుల్‌ వైర్లు కాలిపోయాయి. అయితే ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెరువు, కాలనీ చుట్టూ చెత్తాచెదారాన్ని దూర ప్రాంతానికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.



ఎగిసిపడుతున్న మంటలు



ఆర్పివేస్తున్న ఫైర్‌ సిబ్బంది

23 నుంచి జేఎన్‌వీలో దివ్యాంగుల ప్రతిభాన్వేషణ



రాయదుర్గం: శేరిలింగంపల్లి గోపన్‌పల్లిలోని జవహర్‌నవోదయ విద్యాలయలో ఈనెల 23 నుంచి 28వ తేదీ వరకు దివ్యాంగ విద్యార్థులలో ప్రతిభాన్వేషణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్‌ గోపాలకృష్ణ పర్యవేక్షణలో కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో చండీఘడ్‌, పాట్నా, పూణే, భోపాల్‌, హైదరాబాద్‌ రీజియన్‌లోని జవహర్‌ నవోదయ విద్యాలయాల నుంచి 160 మంది దివ్యాంగ బాలబాలికలు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మ్‌ రెజిలింగ్‌, సైక్లింగ్‌, స్విమ్మింగ్‌, తైక్వాండో, షూటింగ్‌, బ్యాడ్మింటన్‌, ఆర్చరీ, జూడో, సిట్టింగ్‌ వాలీబాల్‌, అథ్లెటిక్స్‌ నిర్వహించనున్నారు. ఈ నెల 23వ తేదీన రాష్ట్ర గవర్నర్‌ జిష్ణుదేవ్‌ వర్మ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని డీసీ గోపాలకృష్ణ తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

జవహర్‌నగర్‌: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మాజీ మేయర్‌ కావ్య అన్నారు. సోమవారం జవహర్‌నగర్‌ కార్పొరేషన్‌ బీఆర్‌ఎస్‌ నాయకులు బండి నవీన్‌కుమార్‌గౌడ్‌ (బీఎన్‌జీ) ఆధ్వర్యంలో క్రికెట్‌ పోటీలు నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 58 జట్టులు పాల్గొనగా.. ఫైనల్‌ పోటీలో వారియర్స్‌ జట్టు మొదటి బహుమతి సాధించింది. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్‌ కావ్య హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ డిప్యూటీ మేయర్‌ శ్రీనివాస్‌, కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్‌, జిట్టా శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌చారి, భార్గవ్‌రామ్‌, మాజీ కార్పొరేటర్లు, నాయకులు ప్రసాద్‌, పరుశురాం, ప్రకాష్‌, ఎల్లస్వామి, బాలరాజు, రమేష్‌, సిద్దులు యాదవ్‌, కృష్ణయాదవ్‌ తదితరులున్నారు.

సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్‌, వివేకానందనగర్‌, కూకట్‌పల్లి పార్టు డివిజన్లలో నెలకొన్న సమస్యల పరిష్కారం, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్‌, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేశ్‌గౌడ్‌, జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్‌ విభాగం అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రోడ్ల నిర్మాణాలను ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుని అలాగే పెండింగ్‌ పనులు త్వరగా పూర్తి చేయాలని, అవసరం ఉన్న చోట నూతన ప్రతిపాదనలు తీసుకోవాలని, మంజూరైన పనులకు త్వరలోనే శంకుస్థాపన చేయాలని సూచించారు. వర్షాకాలంలోగా నాలాల్లో పూడికతీత పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్‌ విభాగం అధికారులు ఈఈ గోవర్ధన్‌ గౌడ్‌, డీఈలు రమేశ్‌, నిఖిల్‌, ఏఈలు రాజీవ్‌, శ్రావణి, సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



చలివేంద్రాల ప్రారంభం

మూసాపేట: కూకట్‌పల్లిలోని ఓమ్ని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కూకట్‌పల్లి సీఐ రాజేశ్‌ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఓమ్ని హాస్పిటల్‌ సీఓఓ డాక్టర్‌ వారిస్‌, ఎస్‌ఐ రామకృష్ణ, జీఎం శ్రీనివాస్‌, హెచ్‌ఆర్‌ విజయ్‌, ఆసిఫ్‌ఖాన్‌, కృష్ణారెడ్డి, అశోక్‌, హాస్పిటల్‌ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్‌ చౌరస్తా వద్ద..

బాలానగర్‌: బాలానగర్‌ పోలీస్‌ స్టేషన్‌ ఆధ్వర్యంలో నర్సాపూర్‌ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాలానగర్‌ డీసీపీ సురేశ్‌ కుమార్‌ బాలానగర్‌ ఏసీపీ హనుమంతారావుతో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దప్పిక తీర్చేందుకు బాలానగర్‌ పోలీస్‌ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో బాలానగర్‌ సీఐ నర్సింహా రాజు, బాలానగర్‌ ట్రాఫిక్‌ సీఐ ఎన్‌. సురేశ్‌, డీఐ నాగిరెడ్డి, ఎస్‌ఐ హాజీమియా సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై పాదయాత్ర

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: హస్మత్‌పేట, మాలాబస్తీ, అబ్రహార్‌నగర్‌లో కార్పొరేటర్‌ ముద్దం నర్సింహా యాదవ్‌ స్థానిక నాయకులతో కలిసి సోమవారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అవసరమున్న చోట్ల నూతన విద్యుత్‌ స్తంభాలు ఏర్పాటు చేసి వీధిదీపాలకు మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. అలాగే వాటర్‌ వర్క్స్‌ జీఎంతో మాట్లాడి లోప్రెషర్‌ సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఏఈ ఆశ, వర్క్‌ ఇన్‌స్పెక్టర్‌ శ్రీకాంత్‌, ఎలక్ట్రికల్‌ లైన్‌మెన్‌ మల్లేశ్‌, రామారావు, లైన్‌ ఇన్‌స్పెక్టర్‌ సురేశ్‌, కృష్ణ, వాటర్‌ వర్క్స్‌ సిబ్బంది లక్ష్మణ్‌, ఓం ప్రకాశ్‌, రమేశ్‌, పారిశుద్ధ్య సిబ్బంది చైతన్య, శ్రీనివాస్‌గౌడ్‌ నాయకులు సయ్యద్‌ ఎజాజ్‌, ఇర్ఫాన్‌, మేకల హరినాథ్‌, యూసుఫ్‌, హర్షద్‌, చాంద్‌, అనీఫ్‌, అజార్‌, ఖాదీర్‌, కర్రె జంగయ్య, మట్టి శ్రీను, బుర్రి యాదగిరి, పోచయ్య, మోహన్‌, శ్రీనివాస్‌ రెడ్డి, కుమ్మరి బాల్‌రాజు, పిట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



అబ్రహార్‌నగర్‌లో డ్రైనేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ నర్సింహాయాదవ్‌ తదితరులు

గిన్నిస్‌ బుక్‌ ఆఫ్‌ వరల్డ్‌ రికార్డులో స్థానం

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి అరుదైన గౌరవం

సాక్షి, సిటీబ్యూరో: కేపీహెచ్‌ బీ కాలనీకి చెందిన మేడిది లలితాకుమారి తన ఇద్దరు చిన్నారులు లీషా ప్రజ్ఞ (8) అభిజ్ఞ (5) గిన్నిస్‌ బుక్‌ ఆఫ్‌ వరల్డ్‌ రికార్డులో స్థానం సంపాదించారు. 18 దేశాలకు చెందిన కీబోర్డ్‌ సంగీత కళాకారులతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని రికార్డు నెలకొల్పడంతో అసెంబ్లీ స్పీకర్‌ గడ్డం ప్రసాద్‌ కుమార్‌, వ్యవసాయ, సహకార మార్కెటింగ్‌ చేనేత వస్త్రాల శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారిని అభినందించారు. డిసెంబర్‌ 1, 2024న హాలెల్‌ మ్యూజిక్‌ స్కూల్‌ విద్యార్థులతో కలిసి గంట వ్యవధిలో ఇన్‌స్టాగాం వేదికగా వీడియోలు అప్‌లోడ్‌ చేశారు. లండన్‌లోని గిన్నీస్‌ బుక్‌ ఆఫ్‌ వరల్డ్‌ రికార్డ్స్‌ అధినేత మిస్టర్‌ రిచర్డ్‌ స్టన్నింగ్‌ సంగీత కళాకారులను విజేతలను ప్రకటించి డిసెంబర్‌ 9, 2024న లండన్‌ నుంచి జూమ్‌ మీటింగ్‌ ద్వారా వారిని అభినందించారు. ఈనెల 14న హైదరాబాద్‌లోని మణికొండలో జరిగిన వేడుకల్లో గిన్నీస్‌ వరల్డ్‌ రికార్డ్‌ ప్రతినిధి ఆనంద్‌ రాజేంద్రన్‌, హాలెల్‌ మ్యూజిక్‌ స్కూల్‌ వ్యవస్థాపకుడు అగస్టీన్‌ దండింగి సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు.



బీఆర్‌ఎస్‌ రజతోత్సవ సభ పోస్టర్‌ ఆవిష్కరణ



పోస్టర్‌ ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్‌ నర్సింహాయాదవ్‌ తదితరులు

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: ఫ్రెండ్స్‌ కాలనీలో కార్పొరేటర్‌ ముద్దం నర్సింహా యాదవ్‌ స్థానికులతో కలిసి బీఆర్‌ఎస్‌ రజతోత్సవ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ వరంగల్‌లో జరిగే సభకు తరలిరావాలని కోరారు. ఓల్డ్‌ బోయిన్‌పల్లి డివిజన్‌ నుంచి 2 వేల మందితో తరలివెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మేకల హరినాథ్‌, కర్రె జంగయ్య, మట్టి శ్రీను, నగేశ్‌ ముదిరాజు, లలిత, రాజ్‌కుమారి, ఐలేశ్‌, చందర్‌, రమేశ్‌గౌడ్‌, రవి, పోచయ్య, యాదగిరి, బాల్‌రాజు, పోచయ్య, రాజుగౌడ్‌ కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌నగర్‌ కమాన్‌ వద్ద..

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్‌ నాయకురాలు ప్రీతి, సీనియర్‌ నాయకుడు ఎర్రబెల్లి సతీశ్‌రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌నగర్‌ కమాన్‌ వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 27న వరంగల్‌లో జరిగే సభకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని వారు కోరారు.



పోస్టర్‌ ఆవిష్కరిస్తున్న ప్రీతి, సతీశ్‌రావు తదితరులు